10 ANNIVERSARY Celebration
టీ మీడియా దశాబ్ది ఉత్సవాలు - 2025
సామాజికం.. ప్రజల పక్షం... www.tmedia.net.in

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 186
పేజీలు : 4

సోమవారం 02.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ



**టీ మీడియా, ఫిబ్రవరి1,తిరుపతి :** టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ అయ్యారు. ముద్దాడ రవిచంద్రకు టిటిడి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవిచంద్ర ప్రస్తుతం సిఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. జీఏడీలో రిపోర్టు చేయాలని అనిల్ కుమార్ సింఘాల్ కు ఆదేశాలు జారీ అయ్యాయి.

1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సింఘాల్ గతంలో 2017 మే 6 నుంచి 2020 అక్టోబర్ 4 వరకు టిటిడి ఈవోగా పనిచేశారు. కేంద్ర సర్వీసులో ఉన్న ఆయనకు టిటిడి ఈవోగా రెండోసారి అవకాశం లభించింది. గతేడాది సెప్టెంబరులో ఆయన టిటిడి ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టారు.

# "నిర్మలమ్మ" బడ్జెట్




# రూ.53.47లక్షల కోట్లు

- 43శాతం పథకాలకే కేటాయింపు
- రూ.16,95,768 కోట్ల అప్పులు

**టి మీడియా, ఫిబ్రవరి 1, ఢిల్లీ బ్యూరో :** స్వాతంత్ర భారత చరిత్రలో తొలిసారి ఆదివారం కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా సంస్కరణల పథాన్ని కొనసాగింపునకే మొగ్గుచూపారు. ఈ మేరకు 2026-27 వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభకు సమర్పించిన ఆమె మొత్తం రూ.53,47,315 కోట్లతో ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ రాబడులను రూ.35,33,150 కోట్లుగా అంచనా వేసిన ఆర్థిక మంత్రి అందులో పన్నుల ద్వారా రూ.28,66,922 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా రూ.6,66,228 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. మూలధన రాబడులను రూ.18,14,165 కోట్లుగా ప్రతిపాదించారు. మూలధన రాబడుల్లో రూ.16,95,768 కోట్లు అప్పులు ద్వారా సమీకరించనున్నట్లు వివరించారు. కేటాయింపుల్లో రక్షణ, రవాణా రంగాలకు అగ్ర తాంబూలం ఇచ్చిన నిర్మలమ్మ, గ్రామీణ భారతానికి నిధులు విదిల్చారు. అలాగే, వ్యవహాయానికి టెక్నాలజీ సొబగులు అద్దేలా కేటాయింపులు చేశారు.వ్యయానికి సంబంధించి, రెవెన్యూ వ్యయం రూ.41,25,494 కోట్లుగా పేర్కొన్నారు. ఇందులో వడ్డీ చెల్లింపులకే రూ.14,03,972 కోట్లు వెళ్లనున్నట్లు వివరించారు. మూల ధన వ్యయం రూ.12,21,821 కోట్లుగా ప్రతిపాదించారు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.4 శాతంగా అంచనా వేసిన ఆర్థికమంత్రి వచ్చే ఏడాది 0.1 శాతం తగ్గించాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు.ఇక రాబడులకు సంబంధించి ప్రతి రూపాయిలో రుణాలు ద్వారానే అత్యధికంగా 24 పైసలు సేకరించనున్నట్లు తెలిపారు. ఆదాయ పన్ను ద్వారా 21 పైసలు, కార్పొరేట్ పన్నుల ద్వారా 18 పైసలు, జీఎస్టీ, ఇతర పన్నుల ద్వారా 15 పైసలు, పన్నేతర ఆదాయం 10 పైసలు, కేంద్ర ఎక్సైజ్ సుంకాల ద్వారా 6 పైసలు, కస్టమ్స్ సుంకాల ద్వారా 4 పైసలు, రుణేతర మూల ధన రాబడుల ద్వారా 2 పైసలు వస్తాయని అంచనా వేశారు.



### రంగాలవారీగా కేటాయింపులు

రవాణా రంగం - రూ.5,98,520 కోట్లు,రక్షణ రంగం రూ.5,94,585 కోట్లు,గ్రామీణాభివృద్ధి రంగం - రూ.2,73,108 కోట్లు,హోంశాఖ కార్యకలాపాలు -- రూ.2,55,234 కోట్లు,వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.1,62,671 కోట్లు,విద్యారంగం - రూ.1,39,289 కోట్లు,ఇంధన రంగం - రూ.1,09,029 కోట్లు,వైద్య, ఆరోగ్యం - రూ.1,04,599 కోట్లు,పట్టణాభివృద్ధి - రూ.85,522 కోట్లు,ఐటీ, టెలికాం - రూ.74,560 కోట్లు,వాణిజ్యం, పరిశ్రమలు - రూ.70,296 కోట్లు,సాంఘిక సంక్షేమం - రూ.62,362 కోట్లు,శాస్త్ర సాంకేతిక రంగాలకు - రూ.55,756 కోట్లు,పన్ను నిర్వహణ - రూ.45,500 కోట్లు,ఎక్స్?టర్నల్ ఎఫైర్స్? - రూ.22,119,ఆర్థిక నిర్వహణ - రూ.20,649 కోట్లు,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి - రూ.6,812 కోట్లు.

### బడ్జెట్లో రూపాయి రాక

అప్పులు - 24 శాతం,ఆదాయ పన్ను - 21 శాతం,కార్పొరేషన్ పన్ను - 18 శాతం,జీఎస్టీ, ఇతర పన్నులు - 15 శాతం,పన్నేతర ఆదాయం - 10 శాతం,ఎక్సైజ్ డ్యూటీ - 6 శాతం,కస్టమ్స్ ఆదాయం - 4 శాతం,రుణం లేని మూలధనం - 2 శాతం.

### రూపాయి పోక

రాష్ట్రాలకు పన్ను చెల్లింపులు - 22 శాతం,రుణాలకు వడ్డీ చెల్లింపులు - 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలు - 17 శాతం,రక్షణ రంగం - 11 శాతం,కేంద్ర ప్రాయోజిత పథకాలు - 8 శాతం,ఆర్థిక సంఘం, ఇతర బదిలీలు - 7 శాతం,ఇతర ఖర్చులు - 7 శాతం,ప్రధాన సబ్సిడీలు - 6 శాతం,పౌర పింఛన్లు - 2 శాతం,

### 43శాతం పథకాలకే.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన జంబో బడ్జెట్?ను రూ.53.47కోట్లతో పద్దు ప్రతిపాదించారు. అయితే ఈసారి బడ్జెట్?లో పథకాలకు అగ్రతాంబూలం ఇచ్చారు. మొత్తం బడ్జెట్?లో 43శాతం నిధులను కేవలం స్కీమ్స్? కోసమే కేటాయించడం గమార్హం.కేంద్రం 2026-27 ఆర్థిక సంతవ్సరంలో రూ.23.21లక్షల కేట్లను వివిధ రకాల పథకాల కోసం కేటాయింపులు చేసింది. ఇది మొత్తం బడ్జెట్?లో 43శాతం. స్కీమ్స్?కు మోదీ సర్కారు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో ఈ కేటాయింపులే స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ పథకాలను రెండు వర్గాలుగా కేంద్రం విభజించింది. అందులో ఒకటి సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్, రెండోది కేంద్ర ప్రాయోజిత పథకాలు ( సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్). ఈ రెండింటిలో కూడా సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్?కు ఏకంగా 17.22 లక్షల కోట్లు కేటాయించింది.సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్?ను సైతం కేంద్రం ఐదు రకాలుగా విభజించింది. 1. జనరల్ సర్వీస్, 2. ఎకానమిక్ సర్వీస్, 3. సోషల్ సర్వీస్, 4. సబ్సిడీ, 5. ఇతర స్కీమ్స్ ఉన్నాయి. వీటిలో సబ్సిడీల కోసం ఏకంగా రూ.4.55లక్షల కోట్లను కేంద్రం ప్రతిపాదించింది. ఇందులో ఫుడ్ సబ్సిడీ కోసం రూ.2.28 లక్షల కోట్లు కాగా, ఫెర్టిలైజర్ సబ్సిడీ కోసం రూ.1.71లక్షల కోట్లను కేటాయించింది. అలాగే, పెట్రోలియం సబ్సిడీ కోసం రూ. 0.12లక్షల కోట్లను ప్రతిపాదించింది.

### రాష్ట్రాలకు రూ.4.41లక్షల కోట్లు

ఈ బడ్జెట్?లో కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే నిధుల విషయాన్ని కూడా ప్రస్తావించింది. రూ.4.41లక్షల కోట్లను 2026-27 ఆర్థిక సంవత్సరంలో పన్నులు, ఇతర రూపాల్లో ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇందులో 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.29 లక్షల కోట్లు ఉంటాయని ఆర్థిక మంత్రి బడ్జెట్?లో ప్రతిపాదించారు.

### వడ్డీలకు రూ.14.04లక్షల కోట్లు

2026-2027 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం వడ్డీ చెల్లింపులకు భారీగా కేటాయింపులు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.14.04లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకే కేటాయించినట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే, జీతాల కోసం రూ.1.66లక్షల కోట్లు, పెన్షన్స్ కోసం రూ.2.96లక్షల కోట్లను కేంద్రం ఈ బడ్జెట్?లో ప్రతిపాదించింది.

## బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ : సిఎం చంద్రబాబు



**టి మీడియా, ఫిబ్రవరి 1,కుప్పం (చిత్తూరు) :** ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ప్రవేశపెట్టారనీ, పౌరుల జీవన శైలిని మార్చేందుకు కేంద్ర బడ్జెట్ దోహదపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గొప్ప బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలిపారు. కుప్పంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింత దూకుడుగా వెళ్లేందుకు ఈ బడ్జెట్టు సహకరించేలా ఉందన్నారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించిందనీ, వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉందన్నారు. 2047 వికసిత్ భారత్ డెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు అని చెప్పారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలు, నెక్ట్స్ లెవల్ ఆఫ్ రిఫార్మ్స్ కు వెళుతుందన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బడ్జెట్ ఉందన్నారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించారని చెప్పారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉందని అన్నారు. టెక్స్ టైల్ సెక్టార్‌కు కూడా ఊతమిచ్చారన్నారు. మన రాష్ట్రానికి ఈ అంశం చాలా ఉపకరిస్తుందన్నారు. పర్యాటకానికి, హాస్పిటాలిటికి కూడా ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. అరకులో టూరిజం పెరగడానికి దోహదం చేస్తుందన్నారు. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయన్నారు. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టడంతో భారత్ డేటా సెంటర్ల హబ్‌గా తయారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖకు గూగుల్ సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు

మిగతా 3లో..

## మోదీ సర్కార్ గుడ్డిగా వ్యవహరిస్తోంది

### కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ విమర్శలు

**టి మీడియా, ఫిబ్రవరి 1, ఢిల్లీ బ్యూరో :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. "ఇదొక గుడ్డి బడ్జెట్. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ సంక్షోభాలు దీనికి కనిపించడం లేదు" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వానికి ఆలోచనలు అడుగంటాయని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లకు ఇందులో ఒక్కటంటే ఒక్క పరిష్కారం కూడా లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా బడ్జెట్?పై స్పందించారు. దేశంలోని దయనీయ పరిస్థితులను వివరిస్తూ ఆరు కీలక అంశాలను ప్రస్తావించారు. "దేశంలోని యువతకు ఉద్యోగాలు లేవు, తయారీ రంగం కుప్పకూలుతోంది. పెట్టుబడిదారులు భయపడి తమ నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. సామాన్యుడి ఇంట్లో పొదుపు ఆవిరైపోతోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న తీవ్ర ఆవేదనలో ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా రాబోయే ఆర్థిక ముప్పులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. దేశం తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, బడ్జెట్ ద్వారా దాన్ని సరిదిద్దాలి. కానీ ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. వాస్తవాలను చూడటానికి ఇష్టపడటం లేదు. సంక్షోభంలో ఉన్న ప్రజలను ఆదుకునే చర్యలు ఇందులో శూన్యం" అని రాహుల్ విమర్శించారు.

**ఐడియాలు అయిపోయాయి: ఖర్గే**

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా మోదీ ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూనే, లోతైన విశ్లేషణ చేశారు. "మోదీ ప్రభుత్వానికి కొత్త ఆలోచనలు రావడం లేదు. 'మిషన్ మోడ్' అని గొప్పలు చెప్పుకునే వారు ఇప్పుడు 'ఛాలెంజ్ రూట్' లోకి వెళ్లిపోయారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కడా ఆగడం లేదు. రాజకీయ చిత్తశుద్ధి లేదు. కనీసం విధానపరమైన లోపాలను దాచుకోవడానికి కొత్త స్లోగన్లు కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం విడ్డూరం" అని అన్నారు.



దేశంలో పెరిగిపోతున్న అసమానతలపై ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలో అసమానతలు బ్రిటిష్ పరిపాలన కాలం నాటి కంటే దారుణంగా పెరిగిపోయాయి. అయినా సరే ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు, పేదలకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. వారి గురించి కనీసం ప్రస్తావన కూడా లేదు" అని అన్నారు.

తయారీ రంగం డీలా, మేక్ ఇన్ ఇండియా ఏది?

ఆర్థిక వ్యవస్థ ఇంజిన్‌గా భావించే తయారీ రంగంపై ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. "తయారీ రంగం పునరుద్ధరణకు ఎలాంటి వ్యూహం లేదు. అది ఇంకా 13 శాతానికే పరిమితమైపోయింది. అసలు మీ 'మేక్ ఇన్ ఇండియా' ఏమైంది? ఎక్కడ దాక్కుంది?" అని నిలదీశారు. "యువతకు ఉపాధి కల్పించేందుకు సీరియస్ ప్లాన్ లేదు. మహిళల భాగస్వామ్యం పెంచే చర్యలు లేవు. పాత స్కిల్ డెవలప్‌మెంట్ పథకాల ఫలితాలేంటో చెప్పలేదు. ఎగుమతులు మందగించాయి. వాణిజ్య లోటు పెరిగింది. రూపాయి విలువ పతనమవుతోంది. వీటిని అడ్డుకోవడానికి మీ దగ్గర ప్లాన్ ఉందా?" అని ప్రశ్నించారు.

## ప్రజా వ్యతిరేక, సమాఖ్య వ్యతిరేక బడ్జెట్

-సిపిఎం పొలిట్‌బ్యూరో

**టీ మీడియా ఫిబ్రవరి 1, న్యూఢిల్లీ :** మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను 'ప్రజా వ్యతిరేక, సమాఖ్యవాద వ్యతిరేక బడ్జెట్'గా సిపిఎం పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 9వ బడ్జెట్ కార్మిక వర్గాలు, సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల ఆర్థిక ప్రయోజనాలను పణంగా పెట్టి మోదీ ప్రభుత్వం సంపన్నుల, ధనవంతుల మరియు కొద్దిమంది బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కట్టుబడి ఉందని స్పష్టమైందని విమర్శించింది. నిర్మలా సీతారామన్ ప్రభుత్వ ఘనతగా ప్రకటించిన 'ఆర్థిక క్రమశిక్షణ'ను.. శ్రామిక ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి అవసరమైన కేటాయింపుల్లో కోత విధిస్తూ, కార్పొరేట్ రంగానికి మరియు ధనవంతులకు పన్ను రాయితీలను కల్పించే మరో మార్గంగా విమర్శించింది. ప్రస్తుత సంవత్సర మరియు వచ్చే ఏడాది బడ్జెట్‌లో ఆదాయాల్లో భారీ కుదింపులు మరియు కోతల ద్వారా ఇది వ్యక్తమైందని పేర్కొంది.

ప్రస్తుతం ముగిసిన 2025-26 సంవత్సరంలో , పన్ను రెవిన్యూ గత సంవత్సర బడ్జెట్‌లో ప్రకటించిన స్వల్ప అంచనాల కన్నా తక్కువగా ఉందని, ఆదాయపన్నులు, జిఎస్‌టి ఆదాయాల్లో తగ్గుదలలో కొంత భాగాన్ని ప్రధానంగా చమురుపై విధించే ఎక్సైజ్ సుంకాల పెంపుతో ప్రభుత్వం నిశ్శబ్దంగా భర్తీ చేసిందని విమర్శించింది. ఆదాయాల్లో ఈ సంక్షోభాన్ని, ఆర్థికవ్యవస్థలో దేనిని ప్రతిబింబిస్తాయో ఆర్థికమంత్రి గమనించలేదు. ఆమె ప్రకటించిన పన్ను ప్రతిపాదనల ఆదాయ చిక్కులను కూడా ప్రస్తావించలేదు. అయితే, 2026-27 సంవత్సరానికి అంచనా వేసిన ఆదాయాలు 2025-26 బడ్జెట్ అంచనాల మాదిరిగానే ఉండడం వలన వాటి వాస్తవికత స్పష్టంగా కనిపిస్తుందని, దీని అర్థం ఆదాయంగా స్వీకరించబడిన జాతీయ

మిగతా 3లో..

## విట్నెస్ డిపోజిషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

- జస్టిస్ గీతా మిట్టల్

3లో..

## మోడీని ఎన్నిసార్లు కలిసిన నో యూజ్

- డిప్యూటీ సీఎం భట్టి

3లో..

## మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా

- మంత్రి కొండా సురేఖ
- ఏదులాపురం సన్నాహక సభ

2లో..

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా

**-మంత్రి కొండా సురేఖ**

**-ఏదులాపురం సన్నాహక సభ**



**టి మీడియా ,ఫిబ్రవరి 1, ఖమ్మం రూరల్ ?:** ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఐక్యమత్యమే మహాబలం

అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

## ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు

మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రచార హోరుకు సర్వం సిద్ధం

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మొండి చేయి

## కార్పొరేట్లకు వరాలు కురిపించింది :సిపిఐ(యం)




**టి మీడియా, ఫిబ్రవరి 1,విజయవాడ :** ఈ రోజు పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని, కేంద్రం నిధులు కేటాయించేటట్లు చేయడంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదు. అప్పులు ఇప్పించి దాన్నే సహాయంగా ప్రకటించుకోవడం దారుణమన్నారు.ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు గతంకన్నా నిధులు తగ్గించి 3వేల కోట్లుకు కుదించారు. ఈ నిధులతో 2026లోనే ఎలా పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నిర్వాసితుల పునరావాసానికి 21వేల కోట్లు అవసరం కాగా ఇందులో ఎంత కేటాయించారో కూడా చెప్పలేదు. మొదటిదశలో కూడా 20శాతమే పునరావాసం పూర్తయినట్లు చెప్తున్నారు. అదికూడా వాస్తవం కాదు. నిర్వాసితులను గాలికి వదిలి పోలవరం ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. అమరావతికి గ్రాంటు ఇవ్వడానికి బదులుగా అప్పులు ఇప్పించడం రాష్ట్రానికి భారం అవుతుంది.ఉపాధిహామీ పథకానికి నిధులు కోతపెట్టారు. కొత్త పథకం ప్రకారం 125 పనిదినాలు కల్పించాలంటే 3 లక్షల కోట్లు కావాలి. అందులో కేంద్రం వాటా 60% ప్రకారం లక్ష 80 వేలు కోట్లు ఇవ్వాలి. కానీ కేటాయించింది. 90 వేల కోట్లు మాత్రమే. అంటే అవసరమైనదానిలో సగం మాత్రమే కేంద్ర ప్రభుత్వ తప్పుడు ప్రచారానికి ఇది నిదర్శనం.రాయలసీమ, కడప ఉక్కు, ఉత్తరాంధ్ర, ప్రకాశం (మార్కాపురం) వెనుకబడిన ప్రాంతాలకు పూర్తి అన్యాయం జరిగింది. మన రాష్ట్రానికి కేంద్రం సహాయం చేస్తున్నదని కూటమి నేతలు రోజూ గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటు. వారం వారం ఢిల్లీ ప్రదక్షిణలు చేస్తున్నా కేంద్రం నిధులు విదల్చలేదు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రాలకు విడుదల చేయాల్సిన నిధుల్లో 2లక్షల కోట్లు కోతపెట్టారు. కేంద్రంలో బిజెపిని బలపరుస్తున్న తెలుగుదేశం, వైసిపి పార్టీలు దీనిపై స్పందించాలిరాష్ట్రానికి, దేశ ప్రజలకు అన్యాయం చేసి కేంద్ర నిధులను కార్పొరేట్లకు పందేరం చేస్తున్న కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలని, రాష్ట్రానికి నిధులు సాధించడానికి ఉద్యమించాలని ప్రజలకు సిపిఐ(యం) రాష్ట్రకార్యదర్శి విజ్ఞప్తి చేశారు.


## ఉచిత (పెళ్లి పందిరి) రిజిస్ట్రేషన్

టి మీడియా పెళ్లి పందిరి ఆధ్వర్యం లో..అఖిల భారత బ్రహ్మణ సర్వీస్ నెట్వర్క్ హెల్ప్ లైన్ సౌజన్యం తో...బ్రాహ్మణ వధువు /వరులు ఉచిత రిజిస్ట్రేషన్, ప్రతీ రిజిస్ట్రేషన్ కు సరిపడ 5 గురి వివరాలు ఉచితంగ పంప బడును.

**అవకాశం :**
**25-1-2026 నుండి**
**24-2-2026 వరకు మాత్రమే.**

**వివరాలు పంపాల్సిన వాట్సప్:**
**382990365,**
**8500459365**

**నోట్:**
**అన్నిశాఖలు,ప్రాంతాలు/విదేశీ/స్వదేశీ/మొదటి/ద్వితీయ వివాహలు/ ఉద్యోగులు /వ్యాపారు లు వివరాలు అందుబాటు లో ఉన్నాయి.**

**ఎటువంటి కాల్స్ అవకాశం లేదు.**


# సింగరేణి కమ్యూనిటీ హాల్... తాళాలు ఎవరి చేతుల్లో?

- ఫంక్షన్లు చేసుకోవాలంటే ఎవరిని అడగాలి?
- పంచాయతీ దా? సింగరేణి కాలరీస్ దా ? మరి ఇంకెవరిది?
- సింగరేణి కాలరీస్ సంస్థ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో అయోమయం




**టీ మీడియా,ఫిబ్రవరి01,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామంలో సింగరేణి కాలరీస్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ఇప్పుడు అయోమయ స్థితికి కేంద్రమైంది. ప్రజల కోసం నిర్మించిన ఈ భవనానికి సంబంధించి ఇప్పటివరకు గ్రామపంచాయతీకి అధికారికంగా హ్యాండ్ ఓవర్ చేయకపోవడం సింగరేణి కాలరీస్ అధికారుల ఘోర నిర్లక్ష్యాన్ని బయటపెడుతోంది. హాల్‌పై ఎలాంటి ప్రైవేట్ దందా జరగడం లేదని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నప్పటికీ, తాళాలు మాత్రం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటం తీవ్ర గందరగోళానికి దారి తీస్తోంది. ఫంక్షన్లు, గ్రామ కార్యక్రమాలు నిర్వహించాలంటే ఎవరి అనుమతి తీసుకోవాలి? ఎవరు బాధ్యత వహించాలి? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు.పంచాయతీకి అప్పగించకుండా, వినియోగ నిబంధనలు ఖరారు చేయకుండా హాల్‌ను అలా వదిలేయడం వల్లే ఈ అయోమయం ఏర్పడిందని గ్రామస్థులు అంటున్నారు. ఇది పూర్తిగా సింగరేణి కాలరీస్ సంస్థ అధికారుల బాధ్యతారాహిత్యమే అని వారు మండిపడుతున్నారు.

**ఈ విషయంపై**

గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా హాల్ నిర్మాణం పూర్తయింది కానీ అధికారిక హ్యాండ్ ఓవర్ జరగలేదు. తాళాల విషయం ఇటీవలే మా దృష్టికి వచ్చింది. పై అధికారులకు నివేదిస్తాం అని తెలిపారు. ప్రజాధనంతో నిర్మించిన భవనానికి ఎవరు బాధ్యత వహించాలి అనే విషయం స్పష్టంగా లేకపోతే, ప్రజలకు ఉపయోగం ఎలా కలుగుతుందనే ప్రశ్న ఇప్పుడు గ్రామమంతా వినిపిస్తోంది. తక్షణమే హాల్‌ను పంచాయతీకి అప్పగించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వా నిర్ణయం గౌరవించని "అధికార పార్టీ"

డిజిటల్ మీడియా ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీలు వారి లాగ ... కార్యక్రమాలు ఆహ్వానం లో ఎక్కడ డిజిటల్ మీడియా అనే పదం వాడటం లేదు.. అధికార పార్టీ వారు /పీఆర్వోలు/సమాచారశాఖ వారు ఆలోచించండి. అవమానించే తీరుసరి కాదు.గౌరవించండి అందరిని షోషల్ మీడియా గాటన కట్టకండి. పిలవని ఆహ్వానంకు వచ్చి గట్టిగ నిరసన రూపం చూపించాల్సి ఉంటుంది. ప్రింట్ కి అనుమతి పొంది పిడి ఎఫ్ లు /ఈపేపర్ కి పరిమితం అయ్యే వారికీ, ఈవెనింగ్ ఎడిషన్ ప్రింట్ కి అనుమతి పొంది ఈ పేపర్ వారికీ,ఎది లేని వారికీ ఇచ్చే మర్యాద, ప్రభుత్వం చెప్పిన ఇతిక్స్ కోడ్ 2021 కి అనుగుణంగ ఉన్న డిజిటల్ వారికి ఎందుకు ఇవ్వరు.

ఇట్లు

**శనగపాటి మురళీ కృష్ణ**

**టి మీడియా (తెలుగు డిజిటల్ )కుటుంభం**

**8919710365**

## మృతుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

- అందించిన గ్రామీణ వైద్యుల సంఘం



**టీ మీడియా ,ఫిబ్రవరి1, తిరుమలాయపాలెం :**మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన ప్రజా వైద్యులు క్రీస్తు శేషులు డాక్టర్ అక్కినపల్లి కృష్ణ ఇటీవల మృతి చెందడంతో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన వెంకట్ రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసు మల్సూర్ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పి రవికుమార్ షేక్ మదర్ ప్రసాద్ రామారావు బాబురావు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఖమ్మం నగరంలోని శ్రీ చక్ర హాస్పిటల్ అధినేత చల్లా భాస్కర్ రెడ్డి తన హాస్పిటల్ తరఫున 50 వేల రూపాయలు గ్రామీణ వైద్యుల తరఫున 50 వేల రూపాయలు మొత్తం ఒక లక్ష రూపాయలు మృతిని కుటుంబ సభ్యులకు అందించి డాక్టర్ అక్కినపల్లి కృష్ణ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని వారికి భరోసా ఇచ్చారు.

## గీత కార్మిక హక్కుల సాధనకై ఉద్యమించాలి

- మండల అధ్యక్షులు బోడపట్ల సతీష్ గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి1, తిరుమలాయపాలెం :**గీత కార్మిక సంఘం హక్కుల సాధనకై ఉద్యమించాలని గీత కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు ఆదివారం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో గౌడ సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క గీత కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని గీత కార్మికులకు ప్రభుత్వం ఐడి కార్డులు మంజూరు చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం గీత కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్ ఎన్నికయ్యారు. గ్రామంలోని గౌడ సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించబడింది. సభ్యుల ఏకగ్రీవ అభిప్రాయంతో బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్‌ను అధ్యక్ష పదవికి ఎన్నుకున్నారు.మల్లం సతీష్ గౌడ్ , బోడపట్ల కృష్ణ, బోడపట్ల భరత్ గౌడ్, వేముల నాగార్జున గౌడ్ బోడపట్ల శివాజీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్‌ను అవమానిస్తే తెలంగాణ భగ్గుమంటుంది

- మండల బిఆర్ఎస్ అధ్యక్షులు "బాష బోయిన వీరన్న"

**టీ మీడియా ఫిబ్రవరి, 1 తిరుమలాయపాలెం :**తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాష బోయిన వీరన్న నేతృత్వంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విచారణకు పిలవడం రాజకీయ కక్ష సాధింపేనని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మానేసి తెలంగాణ ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై గంటల తరబడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారి పై వీధి కుక్కల దాడి



**టీ మీడియా, ఫిబ్రవరి1, భూర్గంపాడు :** మండల పరిధిలో చిన్నారి పై కుక్కల దాడి చేయగా, ప్రమాదవ శాత్తూ గాయపడిన ఓ చిన్నారిని పరామర్శించిన భూర్గంపాడ్ సర్పంచ్ మంద నాగరాజు మండల పరిధిలోని గౌతాపురం కాలనీకి చెందిన కేసుపాక వెంకట్రావుకుమార్తె, చిన్నారి బాలిక వీదికుక్కల దాడిలో క్రిందపడిపోయి కాలు విరిగిపోగావైద్యం నిమిత్తము భద్రాచలంలోని ఓ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నఆ చిన్నారి బిడ్డను పరామర్శించి, బిడ్డ యోగక్షేమాలను కుటుంభీకుల ద్వారా అడిగి తెలుసుకొని కొంత ఆర్థిక సహాయం అందజేసి, మంచితనాన్ని చాటుకున్న సర్పంచ్.

# మృత్యుపాశంగా 'బోడియా తండా' బ్రిడ్జ్

- అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట.
- నిత్యం ప్రమాదాలలు




**టీ మీడియా ,ఫిబ్రవరి 1, కొణిజర్ల :**మండల పరిధిలో తనికెళ్ల మీదుగా బోడియా తండాకు వెళ్లే ప్రధాన మార్గంలోని వంతెన ప్రస్తుతం మృత్యుపాశంగా పరిణమించిన దుస్థితి. ఈ దారిలో నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉండగా రహదారి మధ్యలో ఎన్ని ఏళ్ళ క్రితం నిర్మించిన లో లెవల్ వంతెన శిథిలావస్థకు చేరి ఏ క్షణాన కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ప్రయాణం కొనసాగిస్తున్న దుర్భర దుస్థితిని ప్రజలు అనుభవిస్తున్నా కూడా, స్థానిక అధికారులు మాత్రం "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తుండటంపై గ్రామస్థులు,తండా వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇట్టి వంతెనపై సరైన రక్షణ గోడలు రెండువైపులా కూలిపోవడంతో పాటు, రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. గతంలో ఈ వంతెనపై నుండి అదుపుతప్పి ప్రయాణికులు, వాహనాలు కింద పడిపోయిన తీవ్రమైన సంఘటనలు ఉన్నాయి. వర్షాకాలంలో బ్రిడ్జ్ ఎక్కడుందో తెలియక అనేక వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. గతంలో ఇటుకల లోడ్ దించి వస్తున్న ట్రాక్టర్ తో సహా ఇతర వ్యక్తులు ఇదే బ్రిడ్జి పై నుండి కాలంలో పడి ప్రాణాలు కోల్పోయారు.అయినా , ఈ ఘోరాల నుంచి అధికారులు ఎటువంటి పాఠాలు నేర్చుకోకపోవడం గమనార్హం. ఈ మార్గం గుండా ద్విచక్ర వాహనాల నుండి భారీ ట్రక్కుల వరకు ప్రయాణిస్తున్నాయి. వంతెన బలహీనపడటంతో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు బ్రిడ్జ్ వణుకుతోందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కానీ, రాత్రివేళ వెలుతురు ఇచ్చే విద్యుత్ దీపాలు కానీ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.ప్రాణాలకే గ్యారెంటీ లేదు ప్రమాదం జరిగినప్పుడు వచ్చి పరామర్శించడం కాదు, ప్రమాదం జరగకముందే అరికట్టండి అని తండా వాసులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

ఏదైనా పెద్ద ప్రాణనష్టం జరిగితే తప్ప ఈ మొద్దు నిద్రపోతున్న అధికారులు స్పందించరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి, ఈ బ్రిడ్జ్ స్థానంలో నూతన వంతెన నిర్మించాలని లేదా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తమ ప్రాణాలను కాపాడాలని తనికెళ్ల, బోడియా తండా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

- హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.



**టీ మీడియా, ఫిబ్రవరి01,సింగరేణి(కారేపల్లి):**కారేపల్లి మండలం భీక్యాతండాలోని శ్రీ లక్ష్మితిరుపతమ్మతల్లి ఆలయంలో ఆదివారం కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది.లక్ష్మి తిరుపతమ్మతల్లి, గోపయ్య స్వాములకు కళ్యాణం జరిపించారు. అనంతరం తిరుపతమ్మ మాలధారులకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి కళ్యాణోత్సవానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరైనారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో అప్పాయిగూడెం, గుంపెళ్లగూడెం సర్పంచ్‌లు దండు ప్రవీణ్, గుగులోత్ కృష్ణ వేని,వీరునాయక్, ఉపసర్పంచ్‌లు లాలు, గ్రామపెద్దలు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, జర్పల ప్రసాద్, గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి
- ఉసిరికాయలపల్లిలో రక్తదానం శిబిరం



**టీ మీడియా,ఫిబ్రవరి01,సింగరేణి(కారేపల్లి) :** ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతారని కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు అన్నారు. ఆదివారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ అవరణంలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తుల జీవితాన్ని పెంచి ప్రాణదాతలు అవుతారన్నారు. ఉసిరికాయలపల్లి పంచాయతీలో అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ ప్రజల అభిష్టాం మేరకు ప్రజారంజక పాలన అందిస్తామన్నారు.

## బిఆర్ యస్ నిరసన




**టీ మీడియా ఫిబ్రవరి 1, భద్రాచలం టౌన్ :** భద్రాచలం పట్టణం లో ఆదివారం రోజున జిల్లా అధ్యక్షులు రేగా కాంత రావు అదేశాలమేరకు బిఅర్ యస్ నేతల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారికి సిట్ నోటీసులు జారీ చేసినందుకు భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నిరసన సెగలు చేపట్టారు.కేసీఆర్ కి సీట్ నోటీసులు జారీ చేసి విచారణకు ఆదేశించడం తగదని, చాలా దుర్మార్గమైన చర్య అని, తక్షణమే నోటీసు వెనక్కి తీసుకోవాలని, భద్రాచలం నియోజవర్గ బి ఆర్ యస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ , మానె రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త మార్కెట్లోని పార్టీ కార్యాలయం నుండి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి బైక్ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా బ్రిడ్జి రోడ్డు వరకు నిర్వహించి, అనంతరం అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అన్ని రంగాల నాయకులు పాల్గొన్నారు.

## హటరీర హటరీరీగా కుస్తీ పోటీలు



**టీ మీడియా ఫిబ్రవరి 1, టేక్మాల్ ప్రతినిధి:**మెదక్ జిల్లాఅందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామం తుంబురీశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా అదివారం గ్రామ సర్పంచ్, నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్, ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కోబ్బరికాయ కుస్తీతో మొదలుకొని 5 తులాల వెండి కడెం కుస్తి వరకూ అంగరంగా వైనవంగ కుస్తీ పోటీలు జరిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మల్లయోదులు కుస్తీ పట్టడం జరిగింది. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర కర్ణాటక నాందేడ్ నిజామాబాద్ జహీరాబాద్ మెదక్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి మల్లాయోధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చివరి కుస్తీ మహారాష్ట్ర డేగ్లూర్ కు చెందిన ఓంకార్ కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం అంతపుర్ గ్రామానికి కు చెందిన గంగాధర్ మల్లయోధుల కుస్తీ హటరీరా హటరీరుగా కొనసాగింది. చివరకు అంతపురంకు చెందిన గంగాధర్ పైల్వాన్ కుస్తీ గెలుపొందాడు. గెలుపొందిన కుస్తీ పైల్వాన్ కు సర్పంచ్ నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్ చేతుల మీదుగా పూల మాల వేసి 5 తులాల వెండి కడెం బహూకరించాడు. ఆనంతరం తుంబురీశ్వర స్వామి దర్శించుకుని దివెనలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీహరి, దేవసాయం, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, ప్రవీణ్ పటేల్, వెంకట్,గ్రామ పెద్దలు, రాఘవేంద్రర్, రాములు,నర్సింలు, కృష్ణ మూర్తి, రమేష్, రాజు, ముత్యం, మల్లేశం,శ్రీరాములు, రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం చెలికాని సునీత



**టీ మీడియా ఫిబ్రవరి 1, బూర్గంపాడు :** సారపాక చెందిన చెలికాని సునీత సి ఐ ఎస్ ఎఫ్ లో ఉద్యోగం సాధించి గ్రామవాసుల అభిమానాన్ని కైవసం చేసుకుంది. చిన్నప్పటి నుంచే ఉద్యోగం చేసి కుటుంబానికి మద్దతు ఇవ్వాలనే పట్టుదలతో రేయి పగలు కష్టపడిన ఆమె, ఆర్థిక అడ్డంకులను ఎదుర్కొని ఈ విజయాన్ని సాధించింది. సునీత తన గ్రామంలోని సామాన్య కుటుంబంలో పుట్టింది. తండ్రి మరణించినప్పటికీ తల్లి,సోదరుడు వ్యవసాయ కూలీ చేసి, ఆమెను మంచి భవిష్యత్తును కల్పించాలనే కోరికలో ఉండేవారు. కష్టాలు అడ్డుకోలేకపోయాయి. సి ఐ ఎస్ ఎఫ్ కానిస్టేబుల్ పోస్ట్ కోసం జరిగిన పోటీ పరీక్షలో ఆమె విజయవంతమయ్యింది. శారీరక శిక్షణ, రాత పరీక్షలు, ఇంటర్వ్యూలాంటి దశలన్నీ బాగా దాటి, దేశ రక్షణలో పాల్గొనే అవకాశాన్ని సంపాదించింది. సారపాక మాల మహానాడు సంఘం సంతోషం వ్యక్తం చేసింది. ఆమెకు సన్మానం చేసి, గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పినపాక నియోజకవర్గం ఇన్ చార్జ్ పిల్లి రవి, కృష్ణ సాగర్ బి ఆర్ యస్ రెండో వార్డ్ నెంబర్ ఉసిల్ల రాజేష్, పిల్లి కోటేశ్వరరావు ఇర్రి యుగంధర్, సాతునూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక సమావేశం

**టీ మీడియా ,ఫిబ్రవరి 1,తిరుమలాయపాలెం:** పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో తిరుమలాయపాలెంలో సన్నాక సమావేశం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు ప్రస్తుత పరిస్థితిలో ఎదురవుతున్న సమస్యలు భవిష్యత్తు కార్యచరణ పై సమావేశం విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశా నికి ముఖ్యఅతిథిగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ హాజరై మాట్లాడుతూ.... గ్రామీణ వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలు పరిమితికి మించి వైద్యం చేస్తే చట్టపరమైన పరిమితులను దాటి వైద్య సేవలు అందించవద్దని నిబంధనలకు లోబడి సేవలు అందిస్తేనే వైద్యులకు ప్రజలకు రక్షణ ఉంటుందని సూచించారు. అలాగే గ్రామాల్లో ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల ప్రజలకు అందిస్తున్న సేవలు సమాజం గుర్తించి ఆదరించాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థకు తోడుగా గ్రామీణ వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారు అభిరాయపడ్డారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామీణ వైద్యులు అధ్యక్షులు దుబ్బాకుల వెంకటేశ్వర్లు . ప్రభుత్వం ఆర్ఎంపి, డాక్టర్ల సేవలన అధికారికంగా గుర్తించి తన తగిన రక్షణతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోకినపల్లి బోసు కందగట్ల శ్రీను లక్ష్మీనారాయణ తదితర ఆర్ఎంపీలు పాల్గొన్నారు.



## కారేపల్లిలో బీఆర్ఎస్ రాస్తారోకో

### కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్ష సాధింపుపై నిరసన

**టీ మీడియా, ఫిబ్రవరి01,సింగరేణి(కారేపల్లి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలకు తెగించి ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం-ఇల్లందు ప్రధాన రహదారి కారేపల్లి క్రాస్ రోడ్‌లో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో తో కారేపల్లి క్రాస్ రోడ్‌లో మూడు వైపుల వాహనాలు భారీగా నిలిచాయి. రాస్తారోకో వద్దకు ఎస్సై బైరు గోపి వచ్చి బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈసందర్భంగా వైరా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్, ప్రతిపక్షనాయకులపై కక్షసాధింపుకు పాల్పడుతుందన్నారు. రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ విఫలమైందని, రైతు భరోసా, రుణమాఫీ ఊసు ఎత్తటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిన తరుణంలో ప్రజల దృష్టిని మరలించే కుట్రలో భాగంగా కేసీఆర్‌ను సిట్ విచారణకు నోటీసులు జారీ చేసిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలలో దొడ్డిదారిన గెలవటానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం బీఆర్ఎస్ క్యాడర్‌ను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చేప్పే సమయం అసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్, జర్పుల హచ్చు, బానోత్ శంకర్, బానోత్ మోహన్, డొంకెన రవీందర్, మణికొండ నాగేశ్వరరావు, పాలిక వీరస్వామి, మాలోతు పడిత్యా, తాతా ఉపేందర్ గుగులోతు రవి, బట్టు శ్రీను, బానోతు రాంపండు, షేక్ కాజా, షేక్ సైజ్ జాన్, మంగ్యా, పురం అంజయ్య, దొంతు దాస్, సురభి సాగర్, రేఖ ప్రసాద్, షేక్ పాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు గుంపెళ్ళగూడెం జవాన్‌కు అవార్డు

**టీ మీడియా,ఫిబ్రవరి01,సింగరేణి(కారేపల్లి):** దేశ సరిహద్దులో ప్రజల భద్రతకు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్‌బీ) జవాన్ గా పని చేస్తున్న కారేపల్లి మండలం గుంపెళ్ళగూడెంకు చెందిన దారావత్ వీరు అవార్డు అందుకున్నారు. విధి స్థాయిలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన నిష్ఠావంతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం మరియు ప్రత్యేక పురస్కారంను ఆర్మీ అధికారులు అందజేశారు. ఈసందర్భంగా గుంపెళ్లగూడెంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ఎస్‌బీ జవాన్ దారావత్ వీరు సేవలను సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి వీరునాయక్ కొనియాడారు. దేశరక్షణలో గుంపెళ్ళగూడెంకు చెందిన యువకులు ఎందరో భాగస్వాములుగా ఉన్నారని వారిత్యాగాలు వెలకట్టలేనివని, వారు గ్రామానికి గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యోగ సంఘ ప్రతినిధులు గుగులోత్ శంకర్, బానోత్ వీరన్న, బానోత్ రమేష్ (ఆర్మీ) గ్రామ పెద్దలు గుగులోత్ వీర బాబు, లకావత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికులు మృతి

**టీ మీడియా ,ఫిబ్రవరి 1, కొణిజర్ల:** రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి చెందాడు. ఈ దుర్ఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో పల్లిపాడు నుంచి ఏన్కూరు వెళ్ళే రహదారిపై ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో లాలాపురం గ్రామానికి చెందిన షేక్ యాకూబ్ మియా(33) పల్లిపాడు నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మృతునికి భార్య అమినా బీ రెండు మూడేళ్ళ వయస్సు కలిగిన ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని, పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ ఐ సూరజ్ తెలిపారు.



# ముగిసిన మాజీ సీఎం కేసీఆర్ విచారణ

- నాలుగున్నర గంటలకుపైగా ప్రశ్నలు

**టీ మీడియా, ఫిబ్రవరి1,హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్?ఎస్? పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) అధికారులు సుమారు 5 గంటలుగా విచారణ చేశారు. విచారణ ప్రక్రియను ఆడియో, వీడియో రూపంలో ఐదుగురు ఉన్నతాధికారుల సిట్ బృందం రికార్డింగ్ చేసింది. అలాగే దీనితో పాటు ఆయన ఇచ్చిన కీలక వాంగ్మూలాలను నమోదు చేశారు. అనంతరం సిట్ అధికారులు నందినగర్? నుంచి వెళ్లిపోయారు. కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ అంశంలో సిట్ అధికారులు పలు కీలక ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఈ విచారణ నందినగర్?లోని నివాసం రెండో అంతస్థు గదిలో జరుగింది. ఈరోజు మధ్యాహ్నం పలు డాక్యుమెంట్లు, పరికరాలతో సిట్ అధికారులు కేసీఆర్ నివాసంలోకి వెళ్లారు. సిట్ విచారణ నేపథ్యంలో నందినగర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.



### కాన్వాయ్‌పై పూల వర్షం

రెండు రోజుల క్రితం సిట్ ఇచ్చిన నోటీసు ప్రకారం కేసీఆర్ ఈరోజు మధ్యాహ్నం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నందినగర్ నివాసానికి చేరుకున్నారు. కేసీఆర్ ఎర్రవల్లి నుంచి బయలుదేరే ముందు ఫామ్?హౌస్ వద్దకు భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు తమ అధినేతకు అడుగడుగున నీరాజనాలు పలికారు. కేసీఆర్? కాన్వాయ్‌పై గులాబీ పూల వర్షం కురిపించారు. దారి పొడువునా జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

### ఆడియో, వీడియో రికార్డు

కేసీఆర్ హైదరాబాద్ నందినగర్ నివాసానికి చేరుకునే సమయానికి అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. అంతకు ముందే కేసీఆర్ నివాసానికి చేరుకున్న సిట్ అధికారులు ఆయనను విచారించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. కేసీఆర్ వాంగ్మూలాలు నమోదు చేసుకునేందుకు అవసరమైన కంప్యూటర్లు, ఆడియో, వీడియో పరికరాలను అమర్చుకున్నారు. కేసీఆర్?ను ప్రశ్నిస్తున్న సమయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు నందినగర్ నివాసంలోనే ఉన్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో ఆధారాల ధ్వంసంపై తొలుత ప్రారంభమైన దర్యాప్తు అక్రమ ఫోన్ ట్యాపింగ్‌వైపు మళ్లింది. ఈ వ్యవహారంలో అంతిమ లబ్ధిదారులెవరో తేల్చే ప్రయత్నాల్లో ఉన్న సిట్ అధికారులు నిందితుల నుంచి ఇప్పటికే సేకరించిన వాంగ్మూలాలను కేసీఆర్ ముందుంచి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

### ఇది కక్షసాధింపుకే పరాకాష్ట

కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ విచారణ చేయడం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పరాకాష్ట అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆక్షేపించారు. సిట్ పేరిట ప్రతిపక్ష నేతపై ప్రతీకార దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ విచారణలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలనూ ఉల్లంఘించారన్న ఆయన నోటీసులు ఇవ్వడంలో చట్టపర విధానాలు పాటించలేదన్నారు. ఎర్రవెల్లిలో ఇవ్వకుండా నందినగర్ ఇంటి గోడలకు అంటించారని ఇలా చేయడం చౌకబారు రాజకీయం అని అన్నారు. కేసీఆర్ ఎక్కడ ఉంటున్నారో ఈ రాష్ట్రానికి తెలియదా? అని ప్రశ్నించారు. ఈ సిట్ 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్'గా పనిచేస్తోందని ఆరోపించారు. విచారణకు సహకరిస్తున్నప్పటికీ పోలీసులు అతిగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు.

### దుర్వినియోగం చేశారు

దేశ భద్రత కోసం, ఉగ్రవాద నిర్మూలన కోసం ఫోన్ ట్యాపింగ్ ఉంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం దానిని దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం, రాజకీయ కక్షలకు ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకున్నారని ఆక్షేపించారు.

### సీఎం నివాసం వద్ద భద్రత పెంపు

జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే సమాచారంతో అక్కడ భద్రత పెంచి పోలీసులను మోహరించారు. సీఎం, మంత్రుల నివాసాలను బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే అనుమానంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

# హైదరాబాద్ ఊపిరి ఆగుతోంది..

- బాంబు పేల్చిన ఐఐటీ కాన్పూర్ అధ్యయనం

**టీ మీడియా, ఫిబ్రవరి1,హైదరాబాద్ :** కనిపించదు. వాసన కూడా ఉండదు. కానీ అది ప్రతి ఊపిరితో శరీరంలోకి వెళ్తోంది. హైదరాబాద్ గాలి ఇప్పుడు మనుషులను సైలెంట్‌గా చంపుతున్న ఆయుధంగా మారుతోంది. ఇది పొగమంచు కాదు.. ఇది మామూలు కాలుష్యం కూడా కాదు. ఇది నెమ్మదిగా పనిచేసే విషం. అదే సల్ఫర్ డయాక్సైడ్.. దాన్నేఎస్ ఓ2. అని పిలుస్తారు. ఓవైపు రోడ్లపై ట్రాఫిక్ కదులుతోంది.. మరోవైపు భవనాలు ఎదుగుతున్నాయి. ఇలా నగరం అభివృద్ధి చెందుతున్నట్టే కనిపిస్తోంది. కానీ ఆ అభివృద్ధి వెనక ఒక చీకటి నిజం దాగి ఉంది. మనం పీల్చుకునే గాలిలో విషపూరిత వాయువు ప్రమాదకర స్థాయికి చేరిందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ ప్రాంతాలు ఈ భయంకర దాడికి కేంద్రాలుగా మారుతున్నాయి. వాహనాల పొగ, పరిశ్రమల ఉద్గారాలు కలసి ఇప్పుడు మన ఊపిరిని లక్ష్యంగా చేసుకున్నాయి. దీని ప్రభావం వెంటనే కనిపించదు కానీ ఇకపై శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఊపిరితిత్తులు దెబ్బతింటాయి. ఆస్థమా, శ్వాసకోశ వ్యాధులు మెల్లగా మన జీవితంలోకి ప్రవేశిస్తాయి. హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీపై ఐఐటీ కాన్పూర్ అధ్యయనం చేసింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ఈ స్టడీ జరిగింది. ఇందులో నగరంలోని గాలి కాలుష్య మూలాలు, వాటి తీవ్రతను శాస్త్రీయంగా విశ్లేషించారు. ఆ అధ్యయనంలో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో రోజుకు సగటున 18,101 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ గాలిలోకి విడుదలవుతోంది. ఇదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు 10,701 కిలోల ానఉ2 ఉద్గారాలు నమోదయ్యాయి. ఇంకా ఆందోళన కలిగించే అంశం ఏంటంటే.. జిహెచ్ఎంసి పరిధిలో విడుదలవుతున్నలో 91 శాతం వాహనాల నుంచే వస్తోంది. కానీ ఓ ఆర్ఆర్ ప్రాంతాల్లో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ 92 శాతం ఎస్ ఓ2 పరిశ్రమల నుంచే వస్తోంది. అంటే నగర కేంద్రంలో మనం నడిపే వాహనాలే గాలిని విషపూరితం చేస్తుంటే.. నగర అవతల పరిశ్రమలు ఊపిరిని మింగేస్తున్నాయి. సల్ఫర్ డయాక్సైడ్ ఒక సాధారణ కాలుష్య వాయువు కాదు. ఇది ఫాసిల్ ఇంధనాల దహనంతో ఉత్పత్తి అవుతుంది. ముఖ్యంగా డీజిల్, బొగ్గు వాడకం ఎక్కువైన చోట్ల దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. శాస్త్రవేత్తలు చెబుతున్న ప్రకారం, ానఉ2 గాలి ద్వారా శరీరంలోకి వెళ్లినప్పుడు శ్వాసనాళాల్లో మంట, ఊపిరితిత్తుల వాపు, ఆస్థమా తీవ్రత పెరగడం లాంటి సమస్యలు వస్తాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. ఇది కేవలం ఆరోగ్య సమస్యగా మాత్రమే మిగలదు. వర్షంతో కలిసినప్పుడు ఆమ్ల వర్షంగా మారుతుంది. దీని వల్ల నేల సారం తగ్గుతుంది. పంటలు దెబ్బతింటాయి. చెట్లు ఎండిపోతాయి. అంటే ఇది నగర ఆరోగ్యాన్నే కాదు.. పరిసరాల జీవనవ్యవస్థనే దెబ్బతీసే ముప్పు. ఈ దారుణ పరిస్థితిపై ప్రభుత్వం కూడా స్పందించింది. తెలంగాణ ప్రభుత్వం త్వరలో ఎయిర్ క్వాలిటీ డ్యాష్‌బోర్డ్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎయిర్‌క్వాలిటీని కొలిచే స్టేషన్ల సంఖ్యను పెంచింది. 2024లోనే 40 కొత్త మానిటరింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, రియల్‌టైమ్ డేటాను సేకరిస్తోంది. అంతేకాదు.. వాహనాల ఉద్గారాలు, నిర్మాణ పనులు, పరిశ్రమల కాలుష్యాన్ని లక్ష్యంగా చేసుకుని క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ప్రభుత్వం చెబుతోంది. రీన్యూవబుల్ ఎనర్జీపై దృష్టి పెట్టడం, భారీ కాలుష్యం చేసే పరిశ్రమలను నగరాల నుంచి దూరంగా తరలించడం కూడా ఈ ప్రణాళికలో భాగం. అయితే డ్యాష్‌బోర్డులు చూపే సంఖ్యలు మన ఊపిరిని రక్షించగలవా? ఎందుకంటే హైదరాబాద్ గాలిలోని ఈ విషం ఒక్కసారిగా దాడి చేయదు. అది నెమ్మదిగా మన శరీరాన్ని అలవాటు చేస్తూ చంపుతుంది. మనకు కనిపించదు. మనకు వినిపించదు. కానీ ప్రతి ఊపిరితో మనలోనే దాని ప్రభావం పెరుగుతుంది. అందుకే ఇప్పుడు హైదరాబాద్‌లో జీవించడమంటే కేవలం ట్రాఫిక్, ఉద్యోగాలు, ఇంటి సమస్యలతో కాదు.. శుద్ధమైన గాలితో కూడా పోరాటం చేయడం కూడా ఇందులో భాగమే.



## సుప్రీం అంటే మీరేనా..?

### కేసీఆర్‌ను ప్రశ్నించిన సిట్

**టీ మీడియా, ఫిబ్రవరి1,హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిట్ విచారణ కొనసాగుతోంది. హైదరాబాద్ నందినగర్?లోని కేసీఆర్ నివాసంలో విచారణ జరుగుతోంది. ఆదివారం (ఫిబ్రవరి 1) మధ్యాహ్నం 3 గంటలకు విచారణ స్టార్ట్ కాగా.. ఐదుగురు అధికారుల సిట్ బృందం కేసీఆర్?ను ప్రశ్నిస్తోంది. ఈ కేసులో సాక్ష్యులు, నిందితులు ఇచ్చిన వాంగుల్మాల ఆధారంగా సిట్ బృందం కేసీఆర్?పై ప్రశ్నలు సంధిస్తోంది. కేసీఆర్ స్టేట్మెంట్?ను వీడియో గ్రఫీ ద్వారా రికార్డ్ చేస్తున్నారు అధికారులు. విచారణలో భాగంగా అధికారులు పలు కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. 'సుప్రీం, పెద్దాయన' ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామంటూ ఈ కేసులో కీలక నిందితులు ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని సిట్ అధికారులు కేసీఆర్ ముందు ప్రస్తావించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సుప్రీం, పెద్దాయన అంటే మీరేనా అని కేసీఆర్?ను ప్రశ్నించినట్లు తెలిసింది .రిటైర్డ్ అయిన అధికారులను ఎందుకు పదవుల్లో కొనసాగించారు.. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధకిషన్ రావుతో మీరెప్పుడైనా మాట్లాడారా.. ఒకవేళ మాట్లాడితే ఏ అంశాలపై మాట్లాడారు.. ఫోన్ ట్యాపింగ్ డేటాను మీకు ఎవరూ అందజేశారు వంటి అంశాలపై సిట్ అధికారులు కేసీఆర్?పై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. ఎమ్మెల్యే కొనుగోలు కేసుకు సంబంధించిన వీడియోలు మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించినట్లు తెలిసింది.




# శ్రీవారి డాలర్ల విక్రయంలో మార్పులు

- దర్శన టికెట్ ఉన్న భక్తులకు మాత్రమే

**టీ మీడియా ,ఫిబ్రవరి 1, తిరుమల :**

తిరుమలలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి బంగారు, వెండి డాలర్ల విక్రయ కేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం నుంచి తాత్కాలికంగా మూసివేశారు. స్వామివారి చిత్రంతో కూడిన ఈ డాలర్లను టీటీడీ తయారుచేసి ఇక్కడ భక్తులకు అమ్ముతుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేసిన ఈ ఔట్‌లెట్‌ను పేష్కార్ కార్యాలయం పర్యవేక్షిస్తోంది. కొన్ని నెలలుగా బంగారం ధరలు పెరుగుతుండగా, ఆ మేరకు డాలర్ల ధరల్లో టీటీడీ మార్పు చేయడం లేదు.

**డాలర్ల విక్రయ పద్ధతుల్లో మార్పులు**

మార్కెట్‌లో నిత్యం భారీగా హెచ్చుతగ్గులు నమోదవుతుండగా, ఇక్కడ మాత్రం ప్రతి మంగళవారం సాయంత్రం ధరలు మార్చుతోంది. ఈ క్రమంలో టీటీడీ నష్టపోతోంది. ఈ కేంద్రంలో 5, 10 గ్రాముల బంగారు డాలర్లు విక్రయిస్తుండగా, ప్రస్తుతం ఇవి అందుబాటులో లేవు. కేవలం వెండి డాలర్లు మాత్రమే ఉన్నాయి. రాగి డాలర్లు కొన్నేళ్లుగా నిండుకున్నాయి. ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న సమస్యల దృష్ట్యా టీటీడీ ఉన్నతాధికారులు స్వామివారి డాలర్ల విక్రయ పద్ధతుల్లో మార్పులు చేయనున్నట్లు తెలిసింది. సంబంధిత విభాగంతో సమావేశమై తిరుపతి బులియన్ మార్కెట్?కు అనుగుణంగా రోజువారీగా ధరలను ప్రకటించి అమ్మాలని ప్రణాళిక రచిస్తున్నారు. దర్శనం టికెట్ కలిగిన భక్తులకు మాత్రమే డాలర్లు అమ్మాలని, అదీ ఒకరికి ఒక డాలర్ మాత్రమే ఇవ్వాలని, రూ.50,000 విలువ దాటిన విక్రయాలపై పాన్‌కార్డ్ నంబర్‌ను బిల్లులో నమోదు చేయాలని నిర్దేశించినట్లు తెలిసింది. మరో రెండు రోజుల్లో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. బంగారం ధరలు పెరగడం, బయటి మార్కెట్ కంటే తక్కువ ధరకే లభించడం వల్ల డిమాండ్ ఎక్కువగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై కేవలం దర్శన టికెట్ ఉన్న భక్తులకు మాత్రమే వీటిని ఇస్తారు. రోజువారీ మార్కెట్ ధరల ప్రకారం విక్రయించేలా కొత్త విధానాన్ని టీటీడీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.



**మరింత సమాచారం**

నిత్య కల్యాణం పచ్చతోరణంగా భాసిల్లే తిరుమల శ్రీనివాసుడి సన్నిధిలో వివాహం చేసుకోవాలన్న కుతూహలంతో ఎందరో వధూవరులు ఇక్కడ పెళ్లిపీటలు ఎక్కుతున్నారు. గత 10 ఏళ్లుగా టీటీడీ పాపవినాశనం రోడ్డులోని కల్యాణ వేదిక వద్ద సామాన్యుల పెళ్లిళ్లకు ఏర్పాట్లు చేస్తోంది. ఇక్కడ డిమాండ్? సీజన్‌ను బట్టి మారుతూ ఉంటోంది. 2016 ఏప్రిల్ నుంచి గత ఏడాది డిసెంబర్ వరకు ఈ వేదికగా 26,777 జంటలు ఒక్కటయ్యాయి. ఇక్కడ వివాహం చేసుకునే నూతన దంపతులకు టీటీడీ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శన భాగ్యాన్ని సులువుగా కల్పిస్తోంది. వధూవరులకు, తల్లిదండ్రులతో సహా మొత్తం ఆరుగురికి ఏటీసీ వద్ద ఉన్న క్యూలైన్ మీదుగా ప్రత్యేక ప్రవేశ దర్శన మార్గం (రూ.300)లో ఉచితంగా అనుమతిస్తోంది. దర్శన అనంతరం వివాహ రసీదులో పేర్కొన్న వారి సంఖ్య ఆధారంగా ఉచితంగా లడ్డూలు ఇస్తుంది. వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం కల్యాణ వేదిక వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఇందుకోసం వధూవరులు తమ వయసు ధ్రువపత్రాలు, నివాస వివరాలు, వివాహ ఫొటో, పెళ్లి పత్రిక, కల్యాణ మండపం రసీదుతో పాటు అన్ మ్యారీడ్ సర్టిఫికెట్ సమర్పించాలి. తిరుమల దేవస్థానంలో వివాహం చేసుకునేందుకు వధూవరులు ఇద్దరూ హిందువులై ఉండాలి. వధువుకు 18 ఏళ్లు, వరుడికి 21 ఏళ్లు నిండి ఉండాలి. పెద్దల సమ్మతి లేని రెండో పెళ్లిళ్లను అనుమతించరు. వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు రాలేని పక్షంలో గనక తగిన కారణాలతో లేఖలు సమర్పించాలి. తల్లిదండ్రులు లేనివారు సంరక్షకుల నుంచి తప్పనిసరిగా సమ్మతి పత్రం అందించాలి.

**పదివేల మందికి ఉపాధి**

పెళ్లి అంటే కల్యాణ మండపమే కాదు భోజనాలు, విద్యుదీపాలంకరణ, పుష్పాలంకరణ, ఫొటో వీడియోగ్రాఫర్లు, డ్రోన్ టెక్నీషియన్లు, ఎల్ఈడీ, భోజనాలు, మేకప్, బ్యానర్లు, రవాణా, మంగళ వాయిద్యాలు, వేదికలను సిద్ధం చేయడం వంటి అనేక రంగాలు సంయుక్తంగా పని చేస్తేనే ఒక వివాహం అంగరంగ వైభవంగా సాగేది. తిరుచానూరు, తిరుమల, తిరుపతి పరిసరాల్లో జరిగే పెళ్లిళ్లతో సుమారు 10 వేల మంది వరకు ఉపాధి పొందే అవకాశం ఉంది.